కంపెనీ సెక్రెటరీలకు అద్భుత అవకాశాలు

- రెండున్నరేండ్లలో ఆన్‌లైన్‌లోనే కోర్సు పూర్తి
- ప్రారంభ సగటు ప్యాకేజీ రూ.10 లక్షలు
- వేలాది సీఎస్‌లు అవసరం
- విదేశాల్లోనూ అవకాశాలు : ఐసీఎస్‌ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మెన్ గుప్తా జీఎస్ఎల్ఎన్ వెల్లడి

పాస్ అయితే జాబ్ గ్యారంటీ

నవతెలంగాణ - బిజినెస్ బ్యూరో

"సాధారణంగా కష్టపడి ఏ వృత్తి విద్య కోర్సు పూర్తి చేసిన ఉద్యోగం వస్తోందో.. రాదో అనుమానం ఉంటుంది. ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయినప్పటికీ ఆ తర్వాత ఆశించిన స్థాయిలో వేతన ప్యాకేజీ లభిస్తోందో లేదోనే భయాలు వెంటాడుతాయి. కానీ కంపెనీ సెక్రెటరీ (సీఎస్) కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం తప్పకుండా ఉద్యోగాలు లభిస్తున్నాయి. కోర్సు పూర్తి అయిన వెంటనే క్యాంపస్ సెలెక్షన్‌లోనే దిగ్గజ కంపెనీలు పోటీ పడి విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తున్నాయి. లక్షలాది వేతన ప్యాకేజీలతో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ఈ రంగంలో నిపుణులకు భారీ కొరత ఉండటంతో అద్భుత అవకాశాలు ఎదురు చూస్తున్నాయి. వయస్సు, స్త్రీ, పురుష భేదంతో సంబంధం లేకుండా సీఎస్ కోర్సుల్లో చేరి తమ జీవిత లక్ష్యాలను చేరుతున్న వారి సంఖ్య ప్రతీ ఏడాది పెరుగుతోంది." అని ది ఇన్సిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ చైర్మెన్ సీఎస్ శ్రీలక్ష్మీ నారాయణ గుప్తా గమిని (గుప్తా జీఎస్ఎల్ఎన్) తెలిపారు. 2010 నుంచి ప్రాక్టిసింగ్ కంపెనీ సెక్రటరీగా ఉన్న గుప్తా జీఎస్ఎల్ఎన్ నవ తెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీఎస్‌లకు ఉన్న విస్తృత డిమాండ్, అవకాశాలను పంచుకున్నారు. ఆ వివరాలు..

ఈ కోర్సుకు ఎవరు అర్హులు..?

జవాబు : ఐసీఎస్ఐ కోర్సు చేయడానికి ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ చేసిన ఎవరైనా అర్హులు. కొన్ని సబ్జెక్టులు మినహా సైన్స్, మాథ్స్, సోషల్, కామర్స్ దాదాపు ఏ గ్రూపు వారు అయినా ఈ కోర్సు చేయవచ్చు. వయస్సు పరిమితి లేదు. సుమారుగా రెండున్నరేళ్లలోనే కోర్సు పూర్తి అవుతుంది. సీసీఈఈటీ ప్రవేశ పరీక్ష రాసి ప్రవేశం పొందవచ్చు. ఈ ప్రవేశ పరీక్షకు కూడా శిక్షణ లభిస్తుంది. 120 నిమిషాల్లో 200 మార్కులకు మల్టీపుల్ చాయిస్ ప్రశ్నాపత్రం ఉంటుంది. ఏడాదికి నాలుగు సార్లు ఎంట్రన్స్ ఎగ్జాం, ఫలితాలు ఉంటాయి. డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు సీసీఈఈటీ పరీక్షా రాయకుండానే డైరెక్టుగా ఎగ్జిక్యూటివ్ లెవల్ ప్రోగ్రాంలో ప్రవేశం పొందవచ్చు. ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రాం పాస్ అయిన తర్వాత ప్రొఫెషనల్ ప్రోగ్రాం చేయాల్సి ఉంటుంది.

రెగ్యూలర్‌గా ఇన్‌స్టిట్యూట్‌కు రావాల్సి ఉంటుందా..?

రెగ్యూలర్‌గా రావాల్సిన అవసరం ఉండదు. ఇది ఒక విధంగా డిస్టెన్స్, ఆన్‌లైన్ కోర్సు. ఆసక్తి కలిగిన వారు ఇతర చదువులు, పనులు చేసుకుంటూ కూడా కోర్సు పూర్తి చేయవచ్చు. ఐసీఎస్ఐ ప్రత్యేకంగా ఆన్‌లైన్ క్లాస్‌లను రూపొందించింది. అయితే ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం కొన్ని సార్లు ప్రత్యక్ష క్లాసులను నిర్వహిస్తాం. వాటికి హాజరు కావడం వల్ల ప్రయోజనాలు ఉంటాయి.

ఏడాదికి రెండు సార్లు పరీక్షలను నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తాం. హైదరాబాద్‌లోనే నాలుగు సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాము. ఈ కోర్సును పోస్టు గ్రాడ్యుయేట్ (పీజీ)గా యూజీసీ గుర్తించింది. ఈ సర్టిఫికెట్‌తో పీహెచ్‌డీకి కూడా అర్హత ఉంటుంది.

సీఎస్ పని విధానం ఎలా ఉంటుంది..?

చాలా అద్భుతంగా ఉంటుంది. ఓ సంస్థను స్థాపించడం నుంచి దానికి కావాల్సిన నిధుల సమీకరణ, నిర్వహణ, కార్పొరేట్ లా, సెక్యూరిటీస్ లా, కాపిటల్ మార్కెట్, రెగ్యూలేటరీ సంస్థలతో కలిసి పని చేయడం వరకు మమేకం అవుతారు. కంపెనీని న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా కంపెనీ నిర్వహించడంలో అత్యంత కీలక పాత్ర పోశిస్తారు. కంపెనీ బోర్డుతో ప్రత్యక్ష సంబంధాలు నెరవేర్చాల్సి ఉంటుంది. అంతిమంగా ఓ కంపెనీకి ఏ సమస్య వచ్చినా సిఎస్ ఓ ట్రబుల్ షూటర్‌గా మారుతారు. ప్రతీ పని సంతోషాన్ని ఇవ్వడంతో పాటు అదే స్థాయిలో వేతనాలు, సౌకర్యాలు, గౌరవం, హోదా కూడా పొందుతారు.

ఫీజులు ఎలా ఉంటాయి..?

రెండున్నర ఎళ్లలో పూర్తి అయ్యే ఈ కోర్సుకు భారీ ఫీజులు ఏమీ ఉండవు. సీసీఈఈటీ ఎంట్రన్స్‌కు రూ.2,500 ఫీజు ఉంటుంది. ఇందులో పాస్ అయితే ఎగ్జిక్యూటివ్ లెవల్ కోర్సుకు రూ.22,000, ప్రొఫెషనల్ లెవల్ కోర్సుకు రూ.20,000 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం మూడు దశల కోర్సునకు సుమారుగా రూ.45,000 వ్యయం అవుతుంది. సామాజిక తరగతులతో సంబంధం లేకుండా ఇంటర్, డిగ్రీ, పీజీలో 85 శాతం ఎగువన మార్కులు ఉంటే, బలహీన వర్గాలకు, ఎస్‌సీ, ఎస్‌టీ, వికలాంగులకు ఫీజులో రాయితీ ఉంటుంది. ప్రవేశం, ఫీజులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఐసీఎస్ఐ వెబ్‌సైట్ https://www.icsi.edu/hyderabad/home/ను లేదా 04027177721/24, 9491989900 ఫోన్ నెంబర్లను లేదా ఉప్పల్‌లోని ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ భవన్‌లోనూ సంప్రదించవచ్చు.

ఐసీఎస్ఐ కార్యకలాపాలు గురించి చెప్పండి..?

ది ఇన్సిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తోంది. పార్లమెంట్‌లో చట్టం చేయడం ద్వారా 1980లో ఐసీఎస్ఐని స్థాపించారు. ఢిల్లీ కేంద్రంగా జాతీయ స్థాయిలో ఓ కౌన్సిల్ ఉంటుంది. నాలుగు రీజినల్ కార్యాలయాలు, 73 చాప్టర్లను కలిగి ఉంది. సెంటర్ ఫర్ కార్పొరేట్ గవర్నెన్స్ రీసెర్చ్ అండ్ ట్రయినింగ్ (సీసీజీఆర్‌టీ)లు ముంబయి, హైదరాబాద్, కోల్‌కతాలో ఉన్నాయి. కాగా.. హైదరాబాద్ చాప్టర్‌లో 2300 మంది సీఎస్‌లు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైజాగ్, అమరావతి చాప్టర్లలో 500 మంది పైగా సభ్యులు ఉన్నారు. అమెరికా, బ్రిటన్, యూఏఈ, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్ లాంటి దేశాల్లోనూ కార్యాలయాలు కలిగి ఉండి.. అక్కడి సంస్థలతో కలిసి పని చేస్తున్నాయి. ఐసీఎస్ఐ 75వేల మంది సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీ సెక్రెటరీలను కలిగి ఉన్న సంస్థగా నిలిచింది.

వేతన ప్యాకేజీలు ఎలా ఉంటాయి..?

చాలా బాగుంటాయి. ప్రభుత్వ, ప్రయివేటు రంగ కంపెనీల్లో విస్తృత నియామక అవకాశాలు లభిస్తాయి. ఇతర ప్రొఫెషనల్ కోర్సులతో పోల్చితే మంచి వేతనం పొందవచ్చు. ప్రారంభంలోనే సగటు వార్షిక వేతనం సుమారు రూ.8-10 లక్షలుగా పొందుతున్నారు. కేవలం ఐదేండ్ల నుంచి పదేండ్ల అనుభవం సంపాదిస్తే ఏడాదికి సగటున రూ.25 లక్షల వరకు వేతనం ఆఫర్ చేస్తున్నాయి. అనుభవం, నైపుణ్యాన్ని బట్టి ఏడాదికి రూ.1 కోటి పైగా వేతనం పొందుతున్న వారు ఉన్నారు. ప్రభుత్వ రంగ కంపెనీలు సహా పబ్లిక్ సెక్టార్ కంపెనీల్లోనూ విశేష అవకాశాలు ఉన్నాయి. భారత్‌లోనే కాదు.. విదేశాల్లోనూ ఉపాధి అవకాశాలు పొందవచ్చు. ఎక్కడైతే కంపెనీలు ఉంటాయో.. అక్కడ కంపెనీ సెక్రెటరీ సర్వీసుల అవసరం తప్పకుండా ఉంటుంది.

ఉద్యోగ అవకాశాలు ఎలా ఉన్నాయి..?

ఈ రంగంలో నిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ఉద్యోగ అవకాశాలు పుష్కలం. కోర్సు పూర్తి చేసిన సిఎస్‌లకు తక్షణ ప్లేస్‌మెంట్ లభిస్తోంది. దేశంలో 2 లక్షల మంది సీఎస్‌లకు డిమాండ్, అవసరం ఉంది. కానీ ప్రస్తుతం 75వేల మంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. విపరీతమైన డిమాండ్ ఉండటంతో.. ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రాం లేవల్ కోర్సు పూర్తి చూసిన వారికి కూడా మంచి అవకాశాలు ఉన్నాయి. దేశంలో 27 లక్షల రిజిస్టర్డ్ కంపెనీలు ఉండగా.. అందులో 17 లక్షల వరకు యాక్టివ్ కంపెనీలు ఉన్నాయి. తెలంగాణలో లక్షకు పైగా కంపెనీలు యాక్టివ్‌గా ఉన్నాయి. మెజారిటీ కంపెనీలు సీఎస్‌ల కొరతను ఎదుర్కొంటున్నాయి. రూ.10 కోట్ల మూలధన వ్యయం కలిగిన కంపెనీలో కంపెనీ సెక్రెటరీని నియమించుకోవాలని కంపెనీల చట్టం-2013 చెబుతోంది. దీంతో ఈ రంగంలో మరిన్ని అవకాశాలు పెరగడంతో పాటుగా.. కోర్సు పూర్తి చేసిన వారికి ఉద్యోగం పక్కా అనే చెప్పాలి. లేదా సొంతగా ప్రాక్టీస్ చేసుకోవడానికి అవకాశం ఉంది. సీఎస్‌ల్లో పురుషులకు ధీటుగా సమానంగా మహిళలు ఈ వృత్తిని ఎంచుకోవడం విశేషం.

తెలుగు సాహితీలోకం మర్చిపోలేని కవి అలిశెట్టి

- తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఆనందాచారి
- ఆయన కవిత్వం నేటి తరానికి స్ఫూర్తి : నామోజు బాలాచారి

నవతెలంగాణ-కల్చరల్

తెలుగు సాహితీలోకం మర్చిపోలేని కవి అలిశెట్టి అని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఆనందాచారి అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ సాహితీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి అధ్యక్షతన యువకవి సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆనందాచారి మాట్లాడుతూ తెలుగు సాహితీలోకం మర్చిపోలేని కవి... కలంతో కవాతు చేసి.. రాశి కన్నా వాసి గొప్పదని నిరూపించిన సాహితీ సూరీడు అలిశెట్టి ప్రభాకర్ అని అన్నారు. అక్షర క్షిపణులాంటి కవిత్వంతో సమాజాన్ని అలిశెట్టి మేల్కొలిపారని, ఆయన నుంచి యువ కవులు అందిపుచ్చుకోవాల్సింది అదేనని తెలిపారు. బాలాచారి మాట్లాడుతూ అలిశెట్టి ప్రభాకర్ తెలుగు కవిత్వంలో పరిచయం అక్కరలేని కవి అని అన్నారు. సమాజాన్ని చైతన్యవంతం చేసే పని సాహిత్యకారులపై ఉందన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు డా. రాయవరపు సూర్యప్రకాశరావు, తెలంగాణ సాహితి రాష్ట్ర సహాయ కార్యదర్శి సలీమ, ఉపాధ్యక్షులు అనంతోజు మోహన్‌కృష్ణ మాట్లాడారు. ఈ సమ్మేళనంలో యువ కవులు సలీం కంది కొండ, మహేష్ వెల్పుల, శిరీష, సందీప్, జాహ్నవి, సాత్విక, హథిరామ్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Home Finance | **రిజిస్టర్డు ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్) ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059.
బ్రాంచ్ ఆఫీసు: 1 అంతస్తు, ఆఫీస్ నెం.16-11-20/7/డి, టి.వి.టవర్ ఎదురుగా, మలక్‌పేట్, హైదరాబాద్- 500036

ఏదైతే,
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్-3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువపేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుందని తెలియజేయనైనది.
సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

క్ర. సం.	రుణగ్రహీత /సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నంబరు	ఆస్తి యొక్క వివరణ/ స్వాధీనం చేసుకొన్న తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులోని మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కొత్తపల్లి సతీష్(రుణగ్రహీత), సపర్ అశ్విని (సహ-రుణగ్రహీత), సపర్ అశ్విని (సహ-రుణగ్రహీత), LHDSK00001325256.	మొదటి అంతస్తు, సాన్వి ఎలైట్, ఇంటి నెం.8-2/2//2/103, ఫ్లాట్ నెం.49, 50, 51, 52 మరియు 53, మియాపూర్ గ్రామం, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మునిసిపాలిటీ, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సర్వే నెం.6, ఫ్లాట్ నెం.106, హైదరాబాద్, తెలంగాణ-500039 (రిఫరెన్స్ లాన్ నెం.LHDSK00001325256). సరిహద్దులు: ఉత్తరం:4 అ.ల కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నెం.107, పడమర: ఫ్లాట్ నెం.105/ స్వాధీనతా తేదీ: 07-01-2025	07-06-2022 Rs. 16,15,967/-	హైదరాబాద్-దిల్‌సుఖ్‌నగర్-బి
2.	పంథాటి కృష్ణ (రుణగ్రహీత), పంథాటి మనీషా (సహ-రుణగ్రహీత), LHDSK00001298786.	ఫ్లాట్ నెం.931, శ్రీ సాయి బాలాజీ హోమ్స్, నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా,హైదరాబాద్, నాదర్‌గుల్, హైదరాబాద్ 743, హైదరాబాద్-500035. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.931 ఉత్తర భాగం, దక్షిణం: ఫ్లాట్ నెం.931 దక్షిణ భాగం, తూర్పు: ఫ్లాట్ నెం.963, పడమర: 30 అ.ల వెడల్పు రోడ్డు/ స్వాధీనతా తేదీ: 07-01-2025	09-08-2022 Rs. 21,67,290/-	హైదరాబాద్-దిల్‌సుఖ్‌నగర్-బి
3.	పంథాటి కృష్ణ (రుణగ్రహీత), పంథాటి మనీషా (సహ-రుణగ్రహీత), LHDSK00001298787.	ఫ్లాట్ నెం.931, శ్రీ సాయి బాలాజీ హోమ్స్, నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్, నాదర్‌గుల్, హైదరాబాద్ 743, హైదరాబాద్-500035. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.931 ఉత్తర భాగం, దక్షిణం: ఫ్లాట్ నెం.931 దక్షిణ భాగం, తూర్పు:ఫ్లాట్ నెం.963, పడమర: 30అ.ల వెడల్పు రోడ్డు/ స్వాధీనతా తేదీ: 07-01-2025	09-08-2022 Rs. 15,05,921/-	హైదరాబాద్-దిల్‌సుఖ్‌నగర్-బి

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.
తేది: 13 జనవరి, 2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఆన్‌లైన్‌లో ఉద్యోగుల సమస్యల పరిష్కారం

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కీలక నిర్ణయం

- ప్రతినెలా రెండో, నాలుగో శుక్రవారాల్లో ఆన్‌లైన్ మీటింగ్
- మంత్రి సీతక్క ఆదేశాలతో ఏర్పాట్లు పూర్తి చేసిన ఉన్నతాధికారులు
- ఈనెల 24న తొలి సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు
- హాజరుకానున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సర్వీసు అంశాల్లో ఉద్యోగులకు ఎదురవుతున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నూతన విధానాన్ని తీసుకొచ్చింది. సమస్యల పరిష్కారం కోసం సచివాలయం చుట్టూ తిరగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి నెలా రెండు, నాలుగో శుక్రవారాల్లో ఆన్‌లైన్ మీటింగ్‌లు నిర్వహించనున్నది. ఆ వేదికగా వీలైనంత మేరకు ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభించనున్నది. మంత్రి సీతక్క ఆదేశాలతో తొలి సమావేశాన్ని ఈ నెల 24న నిర్వహించేందుకు ఆ శాఖ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ సమావేశంలో మంత్రి సీతక్క స్వయంగా పాల్గొననున్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు తరచూ సచివాలయం, పంచాయతీ రాజ్ కమిషనరేట్ల చుట్టూ తిరగడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో పనులకు ఆటంకం కలగడంతో పాటు, హైదరాబాదులో ఉన్నతాధికారుల సమయం వృథా అవుతున్నది. అందుకే ఉద్యోగుల సమయం, వ్యయ ప్రయాసలకు చెక్ పెట్టేలా నూతన విధానాన్ని పంచాయతీరాజ్ శాఖ రూపొందించింది. ఉద్యోగుల సమస్యలు, సర్వీస్ అంశాల పరిష్కారానికి ఆన్‌లైన్ విధానాన్ని అవలంబిస్తారు. ఈ విధానం ప్రకారం ప్రతి నెల రెండో, నాలుగో శుక్ర వారాల్లో మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు వరకు... ఓ గంట పాటు ఉద్యోగుల సమస్యలపై ఆన్‌లైన్ సమావేశం నిర్వహిస్తారు. పంచాయతీ రాజ్ శాఖ ఇచ్చే వెబ్ లింక్ ద్వారా సమస్యలున్న ఉద్యోగులు జాయిన్ అయ్యి తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావచ్చు. శాఖ హెడ్ ఆఫీస్ స్థాయిలో పెండింగ్లో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తే.. ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపుతారు. ఆన్‌లైన్ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పీఆర్ఆర్‌డీ డైరెక్టర్ సృజన, మిషన్ భగీరథ, రూరల్ ఇంజినీరింగ్ ఈఎన్‌సీలు అందుబాటులో ఉంటారు. అవసరమైతే మంత్రి సీతక్క సైతం ఆన్‌లైన్ సమావేశంలో పాల్గొంటారు. ఆ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు విని సత్వర పరిష్కారం చూపుతారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తారు. సమస్యలు ఉన్న ఉద్యోగులు, ఏవైనా పత్రాలు సమర్పించదల్చుకుంటే ప్రత్యేక మెయిల్ ఐడీని, వాట్సాప్ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చారు.

ఉద్యోగ సమస్యలకు సత్వర పరిష్కారం: మంత్రి సీతక్క

గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నూతన విధానాన్ని అమలుపరుస్తున్నాం. ఇక హైదరాబాద్ రాకుండానే ఉద్యోగులు ఆన్‌లైన్‌లో తమ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పాలన పరుగులు పెడుతుంది. గ్రామీణ ఉద్యోగులు చురుగ్గా పనిచేస్తే ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ అవుతాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ స్థాయిలో పెండింగ్లో ఉన్న సమస్యలకు ఆన్‌లైన్ గ్రీవెన్స్ విధానం సత్వర పరిష్కారం చూపిస్తుందన్న నమ్మకముంది. ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి.

ఫారం నెం.ఐఎన్‌సి-26
(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30ని అనుసరించి)
కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసును తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర రాష్ట్రానికి మార్చుట కొరకు ప్రకటన
రీజియనల్ డైరెక్టర్, సౌత్‌ఈస్ట్ రీజియన్‌వారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13(4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30 (6) (ఎ) విషయంలో
మరియు
క్లాడియో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
దాని రిజిస్టర్డు ఆఫీసు వద్ద :- ఆఫీసు 11, 5వ అంతస్తు, బిల్డింగ్ 9, మైండ్‌స్పేస్, హైటెక్ సిటీ, మాదాపూర్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా , 500081.,
....పిటిషనర్ కంపెనీ

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి **ప్రకటన** ఇవ్వడమేమనగా, **"తెలంగాణ రాష్ట్రం"** నుండి **"మహారాష్ట్ర రాష్ట్రం"**కి, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, మహారాష్ట్ర ముంబయి వద్ద జూరిస్‌డిక్షన్ పరిధిలోకి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసును మార్చు ఉద్దేశ్యంతో బుధవారం జనవరి 08,2025న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13 క్రింద కేంద్ర ప్రభుత్వానికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ప్రతిపాదిస్తున్నది.
కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు ఆక్షేపణలకు గల కారణాలు చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, చిరునామా: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం దాఖలు చేయుట ద్వారా ఎంసిఏ-21 పోర్టల్ (www.mca.gov.in) పై బట్వాడా చేయవచ్చును. దాంతోపాటు ఒక కాపీని పైన పేర్కొన్న చిరునామా వద్ద పిటిషనర్ కంపెనీకి దాని రిజిస్టర్డు ఆఫీసు వద్దకు పంపవలెను.

కొరకు మరియు తరపున, క్లాడియో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

సం/-	సం/-
అభిజిత్ అశోక్ డియోకులే	శ్రీనారెడ్డి కుందూరు
డైరెక్టర్	డైరెక్టర్
డిఐఎన్ : 10478786	డిఐఎన్ : 03077769

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు:** 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూపార్క్ జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ సంతకందారైన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, (శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది, తరువాత తేది.13-11-2022నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), ఇండియన్ కంపెనీస్ యాక్ట్ 1956 కింద ఓ కార్పొరేట్ బాడీగా మరియు ఓ కంపెనీగా రిజిస్టర్ చేయబడినది, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నది, దాని రిజిస్టర్డ్ ఆఫీస్ :శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు దాని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవి ముంబయి-400710, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చెప్పబడిన చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(చెప్పబడిన రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న వివరాలతో రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు. క్రింద టేబుల్‌లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా చెప్పబడిన డిమాండ్ నోటీసులలో తెలపబడినది. బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ,దిగువ పేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత యాక్ట్‌లోని రూల్ 8తో చదవదగిన ప్రకారం అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని **07 జనవరి, 2025**న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1) మచ్చ సంతోష్, తండ్రి: మచ్చ రాజా వీరమల్లయ్య, వయస్సు: 50 సం॥లు, వృత్తి:అక్షర ఫాల్గుణి టెక్నో సొల్యూషన్స్, నివాసం:- ఫ్లాట్ నెం: 203, సాయి టవర్స్, బండారి లేఅవుట్, నిజాంపేట (గ్రా.), మేడ్చల్ (మం.), మల్కాజ్‌గిరి జిల్లా- 500090., **2) మచ్చ రమాదేవి,** భర్త : ఎం.సంతోష్, వయస్సు: 48 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం:- ఫ్లాట్ నెం: 203, సాయి టవర్స్, బండారి లేఅవుట్, నిజాంపేట (గ్రా.), మేడ్చల్ (మం.), మల్కాజ్‌గిరి జిల్లా- 500090., **3) మచ్చ లక్ష్మీప్రసన్న,** తండ్రి : ఎం.సంతోష్, వయస్సు: 27 సం॥లు, వృత్తి: సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, నివాసం:- ఫ్లాట్ నెం: 203, సాయి టవర్స్, బండారి లేఅవుట్, నిజాంపేట (గ్రా.), మేడ్చల్ (మం.), మల్కాజ్‌గిరి జిల్లా- 500090., 4). **చిల్లగాని సతీష్‌కుమార్,** తండ్రి : శంకరయ్య, వయస్సు: 37 సం॥లు, వృత్తి : సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, నివాసం:- ఇ.నెం.1-53, పచ్చునూర్, మానకొండూర్ (మం.), కరీంనగర్ జిల్లా- 505505., ... రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధ వారసులు	**రూ.30,41,372/-** (రూపాయలు ముప్పై లక్షల, నలభై ఒక్క వేల, మూడు వందల డెబ్బై రెండు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ:- KUTPLTF2212310001- షెడ్యూల్-ఎ :- నెం. 13 (సౌతర్న్ పార్ట్) కలిగిన ఫ్లాట్ మొత్తం, సర్వే నెం. 13 లో, విస్తీర్ణం: 78 చ.గజాలు (మొత్తం 230 చ.గజాల నుంచి), వట్టినాగులపల్లి గ్రామం వద్ద ఉన్నది, గండిపేట మండలం (పూర్వం రాజేంద్రనగర్ మండలం), రంగారెడ్డి జిల్లా మరియు **సరిహద్దులు :- ఉత్తరం :** ఫ్లాట్ నెం. 13 (ఉత్తర భాగం),**దక్షిణం:** ఫ్లాట్ నెం. 14, **తూర్పు:** 25'-0' వెడల్పు రోడ్, **పడమర :** దశరథ్‌సింగ్ & సూరజ్‌సింగ్ యొక్క భూమి., **షెడ్యూల్-బి :-** నెం. 14 (నార్తర్న్ పార్ట్) కలిగిన ఫ్లాట్ మొత్తం, సర్వే నెం. 13 లో, విస్తీర్ణం: 74 చ.గజాలు (మొత్తం 226 చ.గజాల నుంచి), వట్టినాగులపల్లి గ్రామం వద్ద ఉన్నది, గండిపేట మండలం (పూర్వం రాజేంద్రనగర్ మండలం), రంగారెడ్డి జిల్లా మరియు **సరిహద్దులు :- ఉత్తరం :** ఫ్లాట్ నెం. 13,**దక్షిణం:** ఫ్లాట్ నెం. 14 (దక్షిణ భాగం), **తూర్పు:** 25'-0' వెడల్పు రోడ్, **పడమర :** దశరథ్‌సింగ్ & సూరజ్‌సింగ్ యొక్క భూమి.,

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు కూడా ఈ నోటీసులో హెచ్చరించడమేమనగా, **ఎస్ఎఫ్ఎల్** యొక్క అధీకృత అధికారి తనకు సంక్రమించిన చట్టబద్ధమైన అధికారాలతో పైన వివరించిన స్థిరాస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారు. మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీస్ అందిన తర్వాత **ఎస్ఎఫ్ఎల్** యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా లావాదేవీగానీ/మార్పిడం ద్వారాగానీ, బదిలీ చేయలేరు.

తేది: 07-01-2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: వట్టినాగులపల్లి గ్రామం, రాజేంద్రనగర్ (మం.) — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకష్ణ మాదిగ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ సాంస్కృతిక సారథి ఈ నెల 8న జారీ చేసిన సర్క్యులర్ ఉద్యోగులకు నష్టం కలిగించే విధంగా ఉందని, దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేసిన ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ సారథికి చైర్మెన్‌గా ఉండి సర్క్యులర్ తీసుకురావడం బాధాకరమన్నారు. సారథిలో ఉన్న కళాకారులు ప్రయివేటు బహిరంగ సభలు, సమావేశాల్లో పాల్గొనకూడదని ఈ సర్క్యులర్ సారాంశమన్నారు. సీఎం ఎ.రేవంత్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులకు తెలియకుండానే ఈ సర్క్యులర్ జారీ చేశారని తాము భావిస్తున్నామన్నారు. రిజర్వేషన్ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7వ తేదీన వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని అడ్డుకోవడం కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకే ఈ సర్క్యులర్ తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. వెన్నెల గద్దర్ తన వైఖరిని మార్చుకోవాలని, లేని పక్షంలో ప్రభుత్వం ఆమెను సాంస్కృతిక సారథి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

TOYOTA FINANCIAL SERVICES **టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: నెం.21, సెంట్రోపోలిస్, ఫస్ట్ ఫ్లోర్, 5వ క్రాస్, లాంగ్‌ఫోర్డ్ రోడ్, శాంతి నగర్, బెంగళూరు- 560 025.
P: +91 80 4344 2800 | F: +91 80 4344 2930 | cs@tfsin.co.in
www.toyotafnance.co.in | CIN: U74900KA2011FLC058752

ఇ-ఆక్షన్ నోటీసు

స్థిరాస్తి విక్రయానికి సంబంధించిన విక్రయ నోటీసు
ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002తోపాటుగా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధనలు 8 (6) మరియు రూల్ 9 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం (ఆన్లైన్ వేలం) అమ్మకపు నోటీసు

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు నిర్దిష్టంగా రుణగ్రహీత(లు) మరియు పూచీదారుడు(లు) (వారి చట్టపరమైన వారసులతో సహా) తెలియజేసేది ఏమిటంటే, దిగువ వివరించిన రుణదాతకు తనఖా/ధారణ చేయబడింది, టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడింది, మరియు రుణగ్రహీతలు కృష్ణప్రియ ఆటోమొబైల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత), రాధా కృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్(తనఖాదారు/హైపోథేకేటర్),రాధామాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, లీలా కృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, యశోదకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్(హైపోథేకేటర్లు)మరియు శ్రీ ఎం. వి. శ్రీనివాస్, దివంగత శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం(వారసులు(శ్రీమతి మాగంటి శారద, శ్రీ మాగంటి వేణుగోపాల్, శ్రీ మాగంటి మధుసూదనశర్మమరియు(శ్రీ మాగంటి చంద్రమౌళి) & శ్రీ బండారు శ్రీనివాసరావు(హామీదారులు) నుంచి టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, బెంగళూరుకు 31.12.2024 నాటికి బకాయి ఉన్న రూ. 166,87,09,986/- (నూటఅరవైఆరుకోట్లఎనిమిది-ఏడు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనిమిది ఆరు రూపాయలు మాత్రమే) తోపాటుగా తదుపరి ఖర్చులు, ఘటనాత్మక వ్యయాలు మరియు ఛార్జీలతో సహా రికవరీ చేసుకోవడానికి జనవరి30, 2025 (అమ్మకపు తేదీ) నాడు **"ఎలాఉన్నదో అలానే", "ఉన్నది ఉన్నట్లుగానే", "ఏది ఉన్నదో, అదే"** ప్రాతిపదిక విక్రయించబడుతుంది. రిజర్వ్ ధర రూ. 81,90,00,000/- మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 8,19,00,000/-. సర్వీస్ ప్రొవైడర్ M/s.ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్(ఆక్షన్ టైగర్) అహ్మదాబాద్ వెబ్సైట్ https://sarfaesi.auctiontiger.net/ద్వారాఇ-ఆక్షన్‌నునిర్వహిస్తారు.

స్థిరాస్తి వివరణ:
ఇండస్ట్రియల్ ఎస్టేట్ వార్డు నెం. 7, బ్లాక్ నెం.2, సనత్ నగర్, హైదరాబాద్- 500 018లోని సర్వే నెంబర్ 59లోని 6153 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న భూమి దానిలో నిర్మించిన కమర్షియల్ ఫ్లాట్ నెంబర్ A-5, మున్సిపల్ నెంబర్ 7-2-A5 కింద నిర్మించిన అన్ని భవంతులు మరియు దీని సరిహద్దులు దిగువ పేర్కొన్నవిధంగా ఉన్నాయి:
ఉత్తరం వైపు: 60 అడుగుల రోడ్డుబీ **దక్షిణం వైపు:** 80 అడుగుల రోడ్డుబీ **తూర్పు వైపు:** ఫ్లాట్ నం. A-5లో భాగంబీ మరియు **పడమటి వైపు:** 60 అడుగుల రోడ్డు.

అమ్మకపు వివరాలు

టెండర్ డాక్యుమెంట్లు స్వీకరించడానికి చివరి తేదీ మరియు సమయం	జనవరి 28, 2025, సాయంత్రం 4:00 గంటలకు లేదా అంతకంటే ముందు
టెండర్ డాక్యుమెంట్లు సమర్పించాల్సిన చిరునామా	**టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్,** నెం.21, సెంట్రోపోలిస్, ఫస్ట్ ఫ్లోర్, 5వ క్రాస్, లాంగ్‌ఫోర్డ్ రోడ్, శాంతి నగర్, బెంగళూరు- 560 025.
ఇ-ఆక్షన్ తేదీ & సమయం	జనవరి 30, 2025,ఉదయం 11.00 AM నుండిమధ్యాహ్నం 2.00 PM (IST) అమ్మకం పూర్తి అయ్యేంత వరకు ప్రతి 5 నిమిషాలకు ఒక్కసారి సమయం పొడిగించబడుతుంది.
ఇ-ఆక్షన్ పోర్టల్	https://sarfaesi.auctiontiger.net/
రిజర్వ్ ధర:	రూ. 81,90,00,000/- (ఎనభైఒక్కకోటితొంభైలక్షలురూపాయలు మాత్రమే)
ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎమ్డీ (EMD)) :	రూ. 8,19,00,000/- (ఎనిమిదికోట్లపంతొమ్మిదిలక్షలురూపాయలు మాత్రమే)
ఈఎమ్డీ (EMD) రెమిటెన్స్ & ఈఎమ్డీ (EMD) డిపాజిట్ చివరి తేదీ:	బిడ్లను ఆన్లైన్లో సబ్మిట్ చేయడానికి ముందు లేదాజనవరి 28, 2025వ తేదీ4:00 PM లోపు రిజర్వ్ ధరలో 10%ను ఈఎమ్డీ (EMD)గా టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ పేరిట బిడ్డర్లు ఎలక్ట్రానిక్ మోడ్ (ఆర్టీజీఎస్ (RTGS)/ఎన్ఇఎఫ్టీ (NEFT)) ద్వారా ఖాతా నెంబర్: 57500001561343, టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, రిచ్మండ్ రోడ్డు బ్రాంచ్, హెచ్డీఎఫ్సీ (HDFC) బ్యాంక్, ఐఎఫ్ఎస్సీ (IFSC) కోడ్: HDFC0000523కు క్రెడిట్ చేయాలి.
బిడ్ మల్టీప్లయర్	రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)
స్థిరాస్తి తనిఖీ	జనవరి 13, 2025,నుండి, జనవరి 27, 2025,వరకు, 11.00 AM నుండి 5.00 PM మధ్య, అధీకృత అధికారి నుంచి ముందస్తు అపాయింట్మెంట్‌తో.

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నియమనిబంధనల కొరకు, దయచేసి టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వెబ్సైట్ https://www.toyotafinance.co.in/investors/ (Disclosures under SARFAESI Act, 2002"ట్యాబ్కింద) & ఇ-ఆక్షన్ పోర్టల్ https://sarfaesi.auctiontiger.net/లో అందించిన లింక్ను చూడండి.
స్థలం: బెంగుళూరు — సం/- అధీకృత అధికారి,
తేదీ: 09.01.2025 — టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

homefirst We'll take you home
Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 180030008425
Email ID: loanfirst@homefirstindia.com

స్వాధీనతా ప్రకటన
రెఫరెన్స్: ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 లోని రూల్ 8 యొక్క సబ్-రూల్ (1) క్రింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (చట్టం నెం.54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇచ్చినట్లుగా దీని సంబంధిత తేదీలపై జారీచేసిన డిమాండ్ నోటీసు అనుసరించి, సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజుల్లో బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా మిమ్మల్ని/ రుణగ్రహీతలను కోరబడుచున్నది. మీరు/ రుణగ్రహీతలందరూ, నిర్ణీత సమయంలోగా సదరు బకాయి మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందినందున, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) నియమాల క్రింద దాని రూల్స్‌తో చదువబడే హక్కులను సంక్రమించిన అధికారాలను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** కలిగియుంది మరియు వినియోగిస్తుంది. దిగువ పేర్కొన్నట్లు సెక్యూర్డ్ అసెట్స్‌ను **స్వాధీనం** చేసుకుంది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	తాకట్టుపెట్టిన యొక్క ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదినాటికి పూర్తి బాకీపడిన మొత్తం (రూ.లో)	స్వాధీనతా తేది
1.	సింగి రెడ్డి కవిత, సింగి రెడ్డి కవిత	ఫ్లాట్-ప్లాట్ నెం.36 సౌత్ పార్ట్, సర్వే నెం.76, 77 &83, దయానంద్ నగర్ కాలనీ, చీర్యాల గ్రామం & గ్రామపంచాయతీ, కీసర మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా- 501301, హైదరాబాద్, తెలంగాణ-501301. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.33, దక్షిణం: ప్లాట్ నెం.37, పడమర: 30' వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.36 ఉత్తర భాగం.	3-Nov-24	2,202,004	7-Jan-25
2.	దివంగత ఘలోత్ రామ్ పాల్ (మరణించిన), ఘలత్ ఆర్తీ, దివంగత ఘలోత్ రామ్ పాల్ (మరణించిన) యొక్క ఇతర చట్టపరమైన ప్రతినిధులు	ఫ్లాట్-89/భాగం, వార్డు మరియు బ్లాక్ నెం.8, ఫ్లాట్ నెం.89/భాగం, ఇంటి నెం.8-38 యొక్క అనుబంధపు ఖాళీ స్థలం, రుద్ర కాలనీ, శంషాబాద్ గ్రామం & మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-501218. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం.7-117/1 (పాతది), దక్షిణం: 3' సెరి పొరుగువారి ఫ్లాట్, తూర్పు: 18-00 అ.రోడ్డు, పడమర: రైల్వే భూమి.	3-Nov-24	779,594	7-Jan-25
3.	కుంటోళ్ల భాస్కర్, కుంటోళ్ల కవిత, కుంటోళ్ల భాను ప్రసాద్	ఇల్లు-ప్లాట్ నెం.26/భాగం (దక్షిణం వైపు భాగం) & ప్లాట్ నెం.26/భాగం (ఉత్తరం వైపు భాగం)లోని ల్లు, సర్వే నెం.12/ఎ, తుంకుంట గ్రామం, తుంకుంట మునిసిపాలిటీ కింద, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500078, హైదరాబాద్, తెలంగాణ-500078. సరిహద్దులు: ఉత్తరం: వి.విట్టల్ & ఇతరులకు చెందిన స్థలం ఎం. శ్రీనివాస్‌కు అమ్మబడింది, దక్షిణం: 15' వెడల్పు రోడ్డు, తూర్పు: కె. లక్ష్మి ఇల్లు, పడమర: 15' వెడల్పు రోడ్డు.	3-Nov-24	1,395,020	7-Jan-25

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, రుణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, పై పేర్కొన్న తేదీన సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనంలోకి తీసుకున్నారు.
రుణగ్రహీతలు/హామీదారులు మరియు **సాధారణ ప్రజలను** ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, పై పేర్కొన్న ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులు లేదా అందులోని ఏదేని భాగంతో లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులు/సెక్యూర్డ్ అసెట్స్‌తో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది పూర్తిగా చెల్లించు వరకు దానిపై తదుపరి వడ్డీతో చెల్లింపుల ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్లపై ఎగువ పేర్కొన్న మొత్తాలను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్ విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది.
తేది: 13-01-2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ — హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్